యువత క్రీడల్లో రాణించాలి



వాలీబాల్ కిట్ అందజేస్తున్న పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన్న

బోథ్, జనవరి 27: యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన్న సూచించారు. శనివారం సోనాలలో పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో యువకులకు క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ గౌరవాధ్యక్షుడు సాయికృష్ణ, కార్యదర్శి పాటిల్ అమృతరావ్, సలహాదారులు పోశెట్టి, రమేశ్, పోతన్న, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దినేశ్‌కుమార్, లంక విజయ్, సంతోష్, హరీశ్, ఉదయ్ కిరణ్, క్రాంతి పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

ప్రశ్నపత్రం విడుదల చేస్తున్న ఎంపీడీవో సుశీల్ రెడ్డి

బోథ్, జనవరి 27 : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీడీవో సుశీల్ రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్-2023 ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ పరీక్ష మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9, పదో తరగతి విద్యార్థులు రాశారు. మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్-2023లో ప్రథమ స్థానంలో టీఎస్ మోడల్ స్కూల్, ద్వితీయ స్థానంలో జడ్పీఎస్ఎస్ బాలుర విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం నరేశ్, జిల్లా జన విజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

31న రిమ్స్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం

ఎదులాపురం, జనవరి 27 : రిమ్స్‌లో డైయిస్, ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరానికి అపోలో మెడికల్ కాలేజ్ హాస్పిటల్ పీడీయాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అమోల్, స్పైన్ పీడీయాట్రిక్ కార్డియోథోరాసిక్ సర్జన్ డాక్టర్ సునీల్ కుమార్ హాజరుకానున్నారని తెలిపారు. ఇతర వివరాలకు డైస్ మెనేజన్ జైవింద్ నాయక్ సెల్‌నంబర్ 9908361810ను సంప్రదించాలని సూచించారు.

శతాబ్దాలుగా ఆ వంశ ఆడబిడ్డనే..

- పుష్య పౌర్ణమి రోజున నువ్వుల నూనె తాగుతున్న తొడసం మహిళ
- అనాదిగా కొనసాగుతున్న ఆచారం



తైలం తాగుతున్న తొడసం వంశీయుల ఆడబిడ్డ ,మెస్రం నాగుబాయి (ఇన్‌సెట్)

నార్నూర్, జనవరి 27 : ఖాందేవ్ జాతర.. గిరిజనులు ఏటా పుష్యమాసం పౌర్ణమి రోజున ఘనంగా ప్రారంభిస్తారు. ఈ జాతరకు శతాబ్దాల చరిత్ర ఉన్నది. తొడసం వంశస్తులు సంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో ముఖ్య ఘట్టం ఏమిటంటే.. తొడసం వంశ ఆడబిడ్డ ఏండ్లుగా నువ్వుల నూనె తాగడం.. అందులోనూ రెండున్నర కిలోల వరకు తాగడమంటే మాటలు కాదు. ఇలా ఎందుకు తాగుతారని ఆరాతీస్తే..తమ కులదైవంపై ఉన్న నమ్మకంతో సేవిస్తామని చెబుతున్నారు.నార్నూర్‌లో నిర్వహించే ఖాందేవ్ జాతరకు శతాబ్దాల చరిత్ర ఉంది. ఇక్కడ క్రీ.శ.1240-1262లో ఖాందేవుడు కొలువుదీరాడు. అప్పటి నుంచి ఏటా పుష్యమాసం పౌర్ణమి రోజున జాతర ప్రారంభమవుతుంది. ఆ రోజున తొడసం వంశస్తులు ఖాందేవ్ క్షేత్రంలో సంప్రదాయ పూజలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతున్నది. ఈ మహాపూజల మరుసటి రోజున ఆ వంశం ఆడబిడ్డ స్వచ్ఛమైన నువ్వుల నూనె తాగడం విశిష్టత. ఆ వంశానికి చెందిన పటేల్, కటోడా కుటుంబానికి చెందిన ఆడబిడ్డకు తైలం తాగించడం సంప్రదాయం. ఒక ఆడబిడ్డ వరుసగా మూడేండ్ల పాటు నువ్వుల నూనె తాగుతుంది. ఆ తర్వాత మరో మూడేండ్లు మరొకరికి అవకాశం కల్పిస్తారు. ఇలా ఆ వంశం ఆడబిడ్డనే శతాబ్దాలుగా నువ్వుల నూనె తాగుతూ వస్తున్నది. ఇక్కడ విశేషమేమంటే.. విశ్వశాంతిని కోరుతూ ఆ వంశ ఆడబిడ్డ సుమారు రెండున్నర కిలోల స్వచ్ఛమైన నువ్వుల తైలం తాగడం. ఈసారి మహారాష్ట్రలోని జీవితి తాలూకా కొద్దేపూర్ గ్రామానికి చెందిన మెస్రం నాగుబాయి రెండోసారి తైలం తాగింది. ఈ విషయమై ఆమెను పలుకరిస్తే.. తమ వంశస్తులే ఏటా సుమారు రెండున్నర కిలోల నూనె తాగుతామని, అంత తాగినా తమకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చింది. ఇదే మిటని అడుగగా.. 'మా కులదేవుడిపై ఉన్న నమ్మకం.. అంతా ఖాందేవుడి మహిమా అంటున్నది.' వచ్చే ఏడాది మరోసారి తైలం తాగుతానని చెప్పింది. మూడేళ్లు పూర్తయ్యాక మరొకరికి అవకాశం కల్పిస్తారని పేర్కొంటున్నది. పుష్య మాసంలో నెలవంక కనిపించిన మరుసటి రోజున వంశం పెద్దలు సమావేశమై ఎవరు తైలం తాగుతారో నిర్ణయిస్తారని ఆలయ కమిటీ నిర్వాహకుడు తొడసం నాగోరావ్, కటోడాలు (పూజారులు) తొడసం బాపురావ్, తొడసం ఆనంద్ రావ్ తెలిపారు.

బోథ్‌కు తరలిన నాయకులు

భీంపూర్, జనవరి 27: బోథ్‌లో శనివారం నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి భీంపూర్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలు ,అనుబంధ గ్రామాల నుంచి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు వాహనాల్లో తరలివెళ్లారు. వెళ్లిన వారిలో జడ్పీటీసీ సుధాకర్, ఎంపీపీ రత్నప్రభ, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు నరేందర్‌యాదవ్, జహూర్‌అహ్మద్, సంజీవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 27 : బోథ్‌లో నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఇచ్చోడ, సిరికొండ నాయకులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఇచ్చోడ మండలాధ్యక్షుడు ఏనుగుల కృష్ణారెడ్డి, సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న, ఉప సర్పంచ్ తొకల చిన్న రాజన్న, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నార్నూర్, జనవరి 27 : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఖాందేవ్ జాతరలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏఎస్‌సీ చైర్మన్ సురేశ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తొడసం నాగోరావ్, ఉప సర్పంచ్ మహేందర్, రాథోడ్ సికిందర్, యశ్వంత్, బిక్కు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్, జనవరి 27 : జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో ఎంఐఎం పట్టణాధ్యక్షుడు నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సలార్ మిలాత్ ఇంటర్ స్టేట్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలో 32 జట్లు పాల్గొంటున్నాయని నజీర్ తెలిపారు. గెలుపొందిన జట్టుకు రూ. 2 లక్షలు, రన్నర్‌కు రూ. లక్ష నగదు బహుమతి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 27 : ఆదిలాబాద్ రూరల్ మండలం భీంసరి గ్రామంలో 1996లో ఎస్సీ లబ్ధిదారులకు ఇచ్చిన వ్యవసాయ భూముల్లో వసతులు కల్పించాలని ఎంపీటీసీ బిక్కి గంగాధర్ శనివారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. నీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తే మూడు పంటలు వేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇక్కడ లబ్ధిదారులు ఉన్నారు.

జీవన విధానంలో సైన్స్ అవసరం

నార్నూర్,జనవరి 27 : జీవనం విధానంలో సైన్స్ చాలా అవసరమని నార్నూర్ సీఐ రహీమ్‌పాషా అన్నారు. గాదిగూడలోని కేజీబీవీలో తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష పేపర్లను శనివారం ఆవిష్కరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కత్తి సంతోష్, ప్రత్యేకాధికారి ప్రియాంక, సురేందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సదరం స్లాట్ బుకింగ్

ఎదులాపురం, జనవరి 27 : దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం మీ సేవ కేంద్రాల్లో స్లాట్‌బుక్ చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పొందిన సర్టిఫికెట్ల కాల పరిమితి పూర్తయిన వారు రెన్యూవల్ చేసుకొని కొత్తగా సర్టిఫికెట్‌ను పొందాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి , మార్చి నెలలో మీ సేవ కేంద్రాల్లో స్లాట్‌బుక్ చేసుకోవచ్చని తెలిపారు. శారీరక అంగవైకల్యం గల వారు ఫిబ్రవరి 6, 23, మార్చి 5, 22 తేదీల్లో క్యాంపు నిర్వహిస్తారన్నారు. వినికిడి లోపం గల వారు ఫిబ్రవరి 8, 21, మార్చి 7, 20, దృష్టి లోపం గల వారు ఫిబ్రవరి 6, 23, మార్చి 5, 22, మానసిక మాంద్యము గల వారు ఫిబ్రవరి 8, 21, మార్చి 7, 20, మానసిక అనారోగ్యం గల వారు ఫిబ్రవరి 8, 21, మార్చి 7, 20 తేదీల్లో క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆసరా ఫించన్లు, సదరం క్యాంపు సమాచారం కోసం సెల్ నంబర్ 8186000940ను సంప్రదించాలని సూచించారు.

విజయవంతం చేయాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 27: ఖమ్మంలో ఫిబ్రవరి 11, 12వ తేదీల్లో నిర్వహించే తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాత్రం సుగుణ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మహాసభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. సభ్యులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా ఒకరి మృతి

ఉట్నూర్ రూరల్, జనవరి 27: పాత ఉట్నూర్‌కు చెందిన గేడం నరేశ్(45) శనివారం బిర్సాయిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడలో అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఎస్ఐ మనోహర్ వివరాల ప్రకారం.. గేడం నరేశ్ ప్రైవేట్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం ఇంటి నుంచి డ్యూటీకి వెళ్లాడు. శనివారం కొత్తగూడలోని ఓ బాత్రూంలో ఉరి వేసుకున్నాడు. స్థానికులు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భార్య శశిరేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు తెలిపారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

మాట్లాడుతున్న సివిల్ జడ్జి బీ హుస్సేన్

బజార్‌హత్నూర్, జనవరి 27 : యువత, విద్యార్థులు విద్య ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బీ హుస్సేన్ సూచించారు. శనివారం మంజరాంతండా గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. గ్రామస్తులు, యువతకు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగంలోని చట్టాలను గౌరవించాలని సూచించారు. తమ ప్రాథమిక హక్కుల పరిరక్షణకు పోలీసు, న్యాయ వ్యవస్థ సహకారం తీసుకోవాలని తెలిపారు. యువకులు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని , బాలకార్మిక వ్యవస్థ, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్ఞానేశ్వర్, ఎక్సైజ్ సీఐ రాజమౌళి, న్యాయవాదులు శంకర్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఖాందేవ్ ఆలయంలో పూజలు

నార్నూర్, జనవరి 27 : మండల కేంద్రంలోని ఖాందేవ్ ఆలయంలో శనివారం మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రాజేందర్, జాదవ్ కైలాస్, సచిన్ జాదవ్, శేషారావ్, సిబ్బంది ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎదులాపురం, జనవరి 27 : ఐక్యంగా ఉంటూ సంఘం అభ్యున్నతికి పాటుపడాలని మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో తాలూకా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం తరపున చేపట్టే కార్యక్రమాలకు తన వంతుగా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విఠల్, శ్రీనివాస్, కోశాధికారి జైపాల్, మహిళా విభాగం నాయకులు, మండల కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్‌కు నివాళి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 27: ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న చెన్నమనేని దివాకర్‌రావ్ ఈ నెల 26న మృతి చెందాడు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి జోగు రామన్న తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం దుర్గానగర్‌కాలనీలోని వారి నివాసానికి వెళ్లి మృతదేహం వద్ద పూలను వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, సంఘం నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

CHANGE DATE OF BIRTH

★I, DURGAM SHREYAS, S/o. Durgam Swamy, R/o. Vill: Goleti, Teh: Rebbena, State: Telangana. Change My Date of Birth from 05-05-2018 to 05-03-2018 vide affidavit 06-01-2024, Aadhar Card Birth Certificate.
NT-08585

CHANGE OF NAME

By This deed, I The undersigned **GIRI SHOBHA LATHA W/o. GIRI RAMKISHAN,** Plot No.645, Shanthi Nagar, Gayatri Township, Nirmal Dist. 504106 Telangana State, have changed my name to **GIRI SHOBHA W/o. GIRI RAMKISHAN** for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



ఇంద్రవెల్లి: మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్

ఇంద్రవెల్లి, జనవరి 27: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ సూచించారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. యువత చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఉట్నూర్, జనవరి 27: మండలంలోని టక్కుగూడ గ్రామానికి చెందిన లక్ష్మికి రూ.లక్ష, బుచ్చిలింగంకు రూ.2 లక్షల 50వేలు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి. శనివారం తన నివాసంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలను ఆదుకోవాలి

బోథ్, జనవరి 27 : మండలంలోని బాబేర, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన కౌలు రైతులు, రైతులు ఆత్రం శ్రీనివాస్, ఆత్రం భీంరావ్, ఆత్రం కాశీరాం ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 194 జీవో ప్రకారంగా రూ.6 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కుటుంబ యజమానురాలికి నెలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని, వీరి పిల్లలకు ఉన్నతమైన ఉపాధి అవకాశాలు విద్య, వైద్య సదుపాయాలు ఇతర అవకాశాలు అందించాలని, వ్యవసాయ రంగంలో అతి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఇచ్చే విధంగా చిరు ధాన్యాలను పండించే విధంగా కృషి చేయాలని కోరారు. ఆయన వెంట రైతులు భీంరావ్, నవీన్ రాములు, సురేశ్ ఉన్నారు.

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

భీంపూర్: విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలిస్తున్న డీఈవో ప్రణీత

భీంపూర్, జపవరి 27 : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈవో ప్రణీత సూచించారు. శనివారం భీంపూర్ జడ్పీఎస్ఎస్ సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మండలంలోని సర్కారు బడుల్లో బోధన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈవో వెంట ప్రధానోపాధ్యాయురాలు శిల్ప, ఉపాధ్యాయులు ఉన్నారు.

మూఢ నమ్మకాలను వీడాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 27 : విద్యార్థులు మూఢనమ్మకాలు వీడి, శాస్త్రీయ ఆలోచన పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి ప్రణీత అన్నారు. జిల్లా కేంద్రంలోని గజిటెడ్ నంబర్-1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి పరీక్ష కేంద్రం పత్రం విడుదల చేశారు. పరీక్ష నిర్వహిస్తున్న తీరును పరిశీలించి విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు బెదుడ్కర్ సంతోష్‌కుమార్, జిల్లా కోశాధికారి కత్తి శ్రీధర్‌బాబు, ప్రధానోపాధ్యాయురాలు నీలాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీ భర్తీ చేయాలి

భీంపూర్, జనవరి 27 : అంతర్గాం యూపీఎస్‌ను డీఈవో ప్రణీత సందర్శించారు. బడితోట నిర్వహణ , ఉత్తమ ఫలితాలతో ఆదర్శంగా నిలిచిన ఈ పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీ భర్తీ చేయాలని హెచ్ఎం శ్రీకాంత్ డీఈవోకు విన్నవించారు. 81 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. దీనిపై డీఈవో సానుకూలంగా స్పందించారు. త్వరలో ఉపాధ్యాయుడిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డీఈవో వెంట హెచ్ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయుడు జయసారథి ఉన్నారు.

బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి

జైనథ్, జనవరి 27: మండలంలోని ఆయా గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని ఏపీఎం నాగుల భగవాండ్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న ఇంద్రవెల్లికి సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని తెలిపారు. బ్యాంకులో ఎంసీపీ ప్రీపరేషన్‌ను వేగవంతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.50కోట్లకు సంబంధించిన రుణాల మంజూరు పత్రాలు అందజేయనున్నారని అన్నారు. అందులో జైనథ్ మండలంలోని 96 గ్రూపులకు రూ.4.51 కోట్ల చెక్కులు మంజూరు పత్రాలను సీఎం చేతుల మీదుగా అందనున్నాయని అన్నారు. సమావేశంలో మండల సమాఖ్య కోశాధికారి లక్ష్మి, కమ్యూనిటీ కోర్డినేటర్లు శ్రీనివాస్, గంగారం, నాందేవ్, శ్రీనివాస్ రెడ్డి, స్వయం సహాయ సంఘాల మహిళలు, వీవోఏలు పాల్గొన్నారు.

దైవభక్తితో ముందుకు సాగాలి

ఇంద్రవెల్లి, జనవరి 27: ప్రతి ఒక్కరూ దైవభక్తితో ముందుకు సాగాలని సమక మహారాజ్ కోరెంగా యశ్వంత్‌రావ్ అన్నారు. శనివారం తుమ్మగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన జై జంగో జై లింగో దీక్ష సభకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జంగుబాయి దీక్షలను దరించాలన్నారు. కార్యక్రమంలో సురేశ్, కొడప నగేశ్, అర్జున్, పుర్కా బాపురావ్, పుష్పరాణి, హనుమంత్‌రావ్, మాన్కుపటేల్, వినోద్ పాల్గొన్నారు.

జంగుబాయిని దర్శించుకున్న ఎంపీపీ

జంగుబాయి దేవస్థానంలో పూజలు చేస్తున్న ఎంపీపీ

ఉట్నూర్ రూరల్, జనవరి 27: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం పరందోలి గ్రామంలోని జంగుబాయి దేవతను శనివారం ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు దర్శించుకున్నారు. అక్కడ గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నార్నూర్‌లోని ఖాందేవ్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఆదివాసీ నాయకులు లక్ష టిపేట మాజీ సర్పంచ్ సలాం శ్యాంరావ్, బిర్సాయిపేట్ ఎంపీటీసీ ఆత్రం లచ్చు, కుడ్మెత మారుతి, తొడసం సోము ఉన్నారు.

పక్షోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం, జనవరి 27 : కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు పక్షోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో ఛాంబర్ నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా అన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలోని పంచాయతీల్లో, గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, అడిషనల్ డీఎంహెచ్‌వో (కుష్టు, ఎయిడ్స్) డాక్టర్ గజానన్, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి శ్రీధర్, డీపీఎంవోలు వామన్‌రావ్, మధుసూదన్, రమేశ్, ఎల్టీ రమణాచారి పాల్గొన్నారు.

అర్లి(టీ)లో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

అర్లి(టీ)లో చలిమంట వద్ద గ్రామస్తులు

భీంపూర్, జనవరి 27: అర్లి(టీ)లో శనివారం 8.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. తీవ్రమైన చలితో వృద్ధులు ,పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 10 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి స్థానికులు